


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 29- మార్చి- 2024








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM

www.cinemaabazar.com
# సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper
సేవా భారత్ · seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు    Cell: 8019014080    rambabumediahouse@gmail.com
శుక్రవారం 29- మార్చి- 2024

## 'టిల్లు స్క్వేర్' చిత్రం థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది : స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ



'నేను చూసిన అనుభవాల నుంచి పుట్టుకొచ్చిన ఆలోచనే టిల్లు పాత్ర. టిల్లుకీ నాకూ ఒకటే తేడా. వాడు తన మనసులోవన్నీ బయటకు అంటాడు. నేను మనసులో అనుకుంటాను.' అంటున్నారు యువహీరో సిద్దు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా మల్లిక్రామ్ దర్శకత్వం వహించిన చిత్రం 'టిల్లు స్వేర్'. ఈ సినిమాకు కథనం, మాటలు కూడా సిద్దు జొన్నలగడ్డే అందించారు. అనుపమా పరమేశ్వరన్ కథానాయిక. సితార ఎంటర్టైన్‌మెంట్స్, ఫార్చ్యూ న్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదల అవుతున్నది. ఈ సందర్భంగా సిద్దు విలేకరులతో ముచ్చటిం చారు.'డీజే టిల్లు' సమయంలో టిల్లు కేరక్టర్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు లేవు. సినిమా చూసి సర్‌ప్రైజ్ అయ్యారు. ఇప్పుడు టిల్లు మరోసారి వస్తున్నాడంటే అంచనాలు పీక్స్‌లో ఉంటాయి. అందుకే కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంది. ఆ ఒత్తిడిని అధిగమించి మెరుగైన అవుట్ పుట్ ఇవ్వడానికి ట్రై చేశాం. 'డీజే టిల్లు' కథ, పాత్ర.. రెండూ కొనసాగింపుగా 'టిల్లు స్కేర్' ఉంటుంది. పాత కథను గుర్తు చేస్తూ కొత్త అనుభూతినిచ్చే సినిమా ఇది. 'టిల్లు' కూడా ఇందులో ఫస్ట్ పార్ట్‌కంటే ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇందులో ఇంకా పెద్ద సమస్యలో ఇరుక్కుంటా డు. సినిమా అంతా సర్‌ప్రైజులు, షాక్‌లే. తెరపై టిల్లు అస్సలు నవ్వడు. ప్రేక్షకులు మాత్రం పొట్టచెక్కలయ్యేలా నవ్వుతూనే ఉంటారు. సినిమా కూడా ఎక్కువ నిడివి ఉండదు. సినిమాకు ఎంత అవసరమో అంతే ఉంటుంది. ఎక్కడా బోర్ కొట్టదు.

## విశ్వక్ సేన్ లాంచ్ చేసిన 'ఫైటర్ రాజా' థ్రిల్లింగ్ టీజర్



రామ్స్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'ఫైటర్ రాజా'. కృష్ణప్రసాద్ వత్యం దర్శకుడు. దినేష్ యాదవ్, పుష్పక్ జైన్ నిర్మాతలు. గురువారం ఈ సినిమా టీజర్‌ను హీరో విశ్వక్‌సేన్ విడుదల చేశారు. తండ్రి అడుగు జాడల్లో నటించే కొడు కు కథే ఈ సినిమా అని టీజర్ చెబుతున్నది. హీరో కేరక్టరై జేషన్ ఈ సినిమాకు హైలైట్ అని మేకర్స్ చెబుతున్నారు. 'ఈ సినిమాకు సంబంధించిన ప్రతిదీ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. పోస్టర్ డిజైన్. కలర్ గ్రేడింగ్, విజువల్స్ అన్నీ బావున్నాయి. టీజర్ ఆసక్తికరం గా ఉంది. చాలారోజుల తర్వాత చంద్రశేఖర్ యేలేటి సినిమా వైబ్ ఈ టీజర్‌లో చూశాను. రామ్స్‌లోని ప్రతిభ సర్‌ప్రైజ్ చేసింది. తప్పకుండా ఈ సిని మా హిట్ అవుతుంది' అని విశ్వక్‌సేన్ శుభాకాంక్షలు అం దిం చారు.

## దెయ్యం బెడ్‌రూమ్‌లోకి వచ్చిన ఫీల్



నవీన్‌చంద్ర హీరోగా రూపొందుతోన్న హారర్ క్రైమ్ వెబ్‌సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ రిషి'. సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ దయాల్, మాలినీ జీవరత్నం, కుమార్ వేల్ కీలక పాత్రధారులు. నందిని జె.ఎస్ దర్శకత్వంలో సుఖ్‌దేవ్ లాహిరి నిర్మిచారు. ఈ నెల 29న అమెజాన్ ఒరిజినల్‌గా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ మాట్లాడారు. 'చిన్నప్పట్నుంచీ హారర్ సినిమాలు చూడటం, హారర్ కథలు చదవడం ఇష్టం. ఆ ఇష్టంతో తయారు చేసుకున్న కథ ఇది. ఇదొక వెరైటీ కంటెంట్. అందరికీ నచ్చే సిరీస్ అవుతుంది' అని దర్శకురాలు నందిని చెప్పారు. అన్ని ఎమోషన్స్ ఉన్న హారర్ థ్రిల్లర్ ఇదని, ఇలాంటి కేరక్టర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని, వందరోజులు కష్టపడి ఈ సినిమాకు పనిచేశానని, షూటింగ్ పూర్తయ్యాక ఇంటికెళ్తే ఈ సిరీస్‌లోని దెయ్యం బెడ్ రూమ్‌లోకి వచ్చిన ఫీలింగ్ కలిగేదని, అలాంటి భావనే ఆడియన్స్‌కి కలుగుతుందని హీరో నవీన్‌చంద్ర అన్నారు.

## శివమల్లాల నిర్మాతగా నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా ప్రారంభం...



ఫొటో జర్నలిస్ట్ శివ మల్లాల నిర్మాతగా మారారు. శివమ్ పేరుతో చిత్రనిర్మాణ సంస్థను స్థాపించారు. గురువారం నటుడు అలీ, దర్శకనిర్మాతలు ప్రవీణ కడియాల, అనిల్ కడియాల చేతుల మీదుగా బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. చిన్న స్థాయి నుంచి నిర్మాతగా మారిన శివ, భవిష్యత్తులో అగ్ర నిర్మాతగా ఎదగాలని అతిథులు ఆకాంక్షించారు. జనం మెచ్చే సినిమాలు మాత్రమే తన బ్యానర్ నుంచి వస్తాయని శివ మల్లాల తెలిపారు.

## 'శశివదనే' చిత్రం నుంచి 'గోదారి అటు వైపో..' సాంగ్ రిలీజ్



రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న చిత్రం 'శశివదనే'. సాయిమోహన్ ఉబ్బర దర్శకుడు. అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల నిర్మాతలు. ఏప్రిల్ 19న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని పాటలను మేకర్స్ విడుదల చేశారు. 'గోదారి అటు వైపో..' అంటూ సాగే ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రాయగా, అనుదీప్ దేవ్ స్వరపరిచి ఆలపించారు. శ్రీమాన్, దీపిక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ, రంగస్థలం మహేశ్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్రీసాయికుమార్ దారా, సంగీతం: శరవణన్ వాసుదేవన్, అనుదీప్ దేవ్.




